# కాంగ్రెస్ వస్తే చీకటే..

**• బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం • ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి**

దేవరకద్ర, నవంబర్ 11 : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ చీకటిమయంగా మారుతుందని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలోని గూరకొండ, పెద్దగోప్లాపూర్, మీనుగోనిపల్లి, గుడిబండ తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రైతుల సాగు కోసం ఊక చెట్టు వాగుపై రూ.7కోట్లతో రెండు చెక్ డ్యాంలు నిర్మించమన్నారు. అదేవిధంగా గ్రామం నుంచి పెద్ద రాజమూర్ గ్రామం వరకు రూ.5.5కోట్ల నిధులతో బీటీ నిర్మాణం చేశామన్నారు. గ్రామంలో 'మన ఊరు-మన బడి' కింద పాఠశాల పునర్నిర్మాణానికి రూ.1.60కోట్లు మంజూరు కావడంతో పూర్తి చేశామని తెలిపారు. పెద్దగోప్లాపూర్, మీనుగోనిపల్లి గ్రామాలకు ప్రత్యేక గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశామన్నారు. చిన్న గ్రామాల్లో సీఎం కేసీఆర్ సహకారంతో ఎంతో అభివృద్ధి చేశామని చెప్పారు. దేశంలో అమలు కాని సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలు అవుతున్నాయన్నారు. రైతులకు 24 గంటల పాటు విద్యుత్ అందుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. మరోసారి కేసీఆర్ అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉందన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లో కష్టపడి బీఆర్ఎస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి హ్యాట్రిక్ సాధించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం పెద్ద గోప్లాపూర్‌లో మాజీ ఎంపీటీసీ జయమ్మరామన్‌గౌడ్, గుడిబండ గ్రామంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కాటం ప్రదీప్‌కుమార్ గౌడ్, కుర్వ రాందాస్, మోహన్‌రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.



దేవరకద్ర : పెద్ద గోప్లాపూర్‌లో చేస్తున్న ఎమ్మెల్యే ఆల


## బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

కొత్తకోట/భూత్పూర్, నవంబర్ 11 : కొత్తకోట పట్టణంలోని 11వ వార్డుకు చెందిన వంద మంది కాంగ్రెస్ పార్టీ యువకులు అయ్యన్న ఆధ్వర్యంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో చేరారు. 11, 14వ వార్డులకు, కానాయపల్లి గ్రామానికి చెందిన ఇజ్రాయిల్, సోహేల్, ఆసిస్, ఇమ్రాన్, రావు లభరత్‌రెడ్డి, నాగరాజు, రాంచంద్రితోపాటు వంద మంది పార్టీలో చేరారు. అలాగే భూత్పూర్ మండలం రావులపల్లి గ్రామానికి చెందిన 30మంది కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నాయకుడు ఆల శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో శనివారం అన్నాసాగర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, బాల్‌నారాయణ, ప్రశాంత్, బాబు రెడ్డి, పద్మ, మహేశ్, వికాస్, శ్రీనుజీ, రాజుయాదవ్, సుదర్శన్‌రెడ్డి, బాలకృష్ణ, ప్రదీప్‌కుమార్‌గౌడ్, నరోత్తంరెడ్డి, సర్పంచ్ శ్రీనయ్య, రాజారెడ్డి, కరుణాకర్‌గౌడ్, శ్రీశైలం ఉన్నారు.



భూత్పూర్ : బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ఆల

# అభివృద్ధికి పట్టం కట్టాలి



మూసాపేట : కొమిరెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న ఆల మంజుల

మూసాపేట, నవంబర్ 11 : తెలంగాణలో సీఎం కేసీఆర్ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ అందుతున్నాయని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి ఆల మంజుల అన్నారు. మండలంలోని కొమిరెడ్డిపల్లి, నందిపేట, వేముల గ్రామాల్లో ఆల మంజుల స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆమెకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి మద్దతుగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలను నమ్మొద్దని, మోసపోతే గోస పడాల్సి వస్తుందని వివరిస్తూ బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఇతర పార్టీల నాయకుల ప్రలోభాలకు లొంగిపోతే గోస పడక తప్పదని ఆమె ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



దేవరకద్ర : కోయిల్‌సాగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



భూత్పూర్ : పోతులమడుగులో ప్రచారం చేస్తున్న ఎంపీపీ శేఖర్‌రెడ్డి

### దేవరకద్రలో..

దేవరకద్ర, నవంబర్ 11 : నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికే పట్టం కట్టాలని బీఆర్ఎస్ పార్టీ గ్రామాధ్యక్షుడు తిమ్మయ్య అన్నారు. శనివారం మండలంలోని కోయిల్‌సాగర్, బస్వాపూర్ గ్రామాల్లో కార్యకర్తలు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలనలో గ్రామాలు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాడ తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆలను అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ వైపే ఉన్న ప్రజలు

భూత్పూర్, నవంబర్ 11 : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పోతులమడుగు గ్రామంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికీ చేరుతున్నట్లు వారు తెలిపారు. కారుగుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆలను గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నర్సింహ గౌడ్, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణ గౌడ్, సత్యనారాయణ, నాయకులు గోప్లాపూర్ సత్యనారాయణ, మురళీధర్‌గౌడ్, అశోక్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రమేశ్‌చందర్ పాల్గొన్నారు.

### ప్రతిపక్షాలకు చోటు లేదు

మూసాపేట(అడ్డాకుల), నవంబర్ 11 : దేవరకద్రలో ప్రతిపక్ష పార్టీలకు చోటు ఇవ్వొద్దని పెద్ద మునగల్‌చేడ్ సర్పంచ్ విజయలక్ష్మి అన్నారు. శనివారం అడ్డాకుల మండలంలోని కందూరు అనుబంధ గ్రామాలు వడ్డేపల్లి, చౌడాయిపల్లి గ్రామాల్లో ఆమె స్థానిక బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో పత్రాలను అందజేస్తూ కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## ఓటు వేసి ఆశీర్వదించాలి

కొత్తకోట, నవంబర్ 11 : తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలంటే సంక్షేమ పథకాలు పొందిన ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఓటర్లను కోరారు. శనివారం మండలంలోని కానాయపల్లి, ఈదులబాయి తండా, సంకిరెడ్డిపల్లి గ్రామాల్లో ఓటర్లను కలిసి ఆయన విజ్ఞప్తి చేశారు. కానాయపల్లిలో దారమోని సత్యనారాయణ ఇంటికి వెళ్లి తన ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈసారి అఖండ మెజార్టీతో గెలుస్తామని ఆ వృద్ధుడు ఆశీర్వదించారు. మండలంలోని కనిమెట్టలో ఎంపీపీ గుంతమౌనిక ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల మ్యానిఫెస్టోపై గడపగడపకూ వివరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వంశీధర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, నరోత్తంరెడ్డి, ప్రశాంత్, బాలకృష్ణ, బాబురెడ్డి, అయ్యన్న, సుదర్శన్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, భాస్కర్, కొండారెడ్డి, బాల్‌నారాయణ, సంధ్య, శ్రీను పాల్గొన్నారు.



కనిమెట్టలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ గుంతమౌనిక

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు

దేవరకద్ర, నవంబర్ 11 : అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో రహదారిపై ఎన్నికల అధికారులు, పోలీసులు వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడుతుండడంతో వాహనాల్లో మద్యం, నగదు తరలింపును అడ్డుకునేందుకు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి వాహనాన్ని పోలీసులు తనిఖీ చేశారు.



ఎమ్మెల్యే వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

కొత్తకోట, నవంబర్ 11 : మండల పరిధిలోని నాచారంపేట తండాలో సయ్యద్ అబ్దుల్లా షా ఖాద్రి ఉర్సు ఉత్సవాల్లో శనివారం రాత్రి సర్పంచ్ చంద్రకళ గోపాల్‌నాయక్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవాల్లో మండలంతోపాటు ఉమ్మడి జిల్లాలో ఇతర ప్రాంతాల నుంచి భక్తులు విచ్చేసి మొక్కులు చెల్లించుకోనున్నారు. కార్యక్రమంలో గోపాల్‌నాయక్, మత గురువులు పాల్గొన్నారు.